నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
MAHABUBNAGAR NARAYANPET


## చేపల కోసం వల వేస్తే.. కొండ చిలువ లభ్యం

కొత్త కోట, జనవరి 6 : కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చేపల కోసం వల వేయగా ఆ వలలో కొండ చిలువ చిక్కుకున్న ఘటన సోమవారం కొత్త కోట పరిధిలోని గుంపుగట్టు ప్రాంతంలో చోటుచేసుకున్నది. చేపల కోసమని కొంతమంది వ్యక్తులు కొత్త కోట పరి ధిలోని గుంపు గట్టు దగ్గర రామ న్‌పాడ్ పంపు హౌస్ పక్కనున్న కాల్వలో వల వేశారు. కొంత స మయం తర్వాత వల బరువు అనిపించి లాగగా అందులో కొండ చిలువను గుర్తించి దానిని అక్కడే వదిలేసి వెళ్లి పోయారు. ఆ దారిన వెళ్తున్న రమేశ్, సాగర్ దానిని గమనించి స్నేక్స్ సొసైటీ చీర్ల కృష్ణ సాగర్‌కి సమాచారం ఇవ్వగా వెంటనే వలలో చిక్కుకున్న కొండ చిలువను బయటకు తీసి దానిని సురక్షితంగా బంధించారు. కొండ చిలువ దాదాపు 8 కేజీల బరువు 11అ డుగుల పొడవు ఉందని తెలి పారు.

## రైతు భరోసాపై మాటమార్చిన కాంగ్రెస్

- నేటి నుంచి 10వ తేదీ వరకు మండల కేంద్రాల్లో నిరసనలు
- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మక్తల్, జనవరి 6 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసాను రూ.15వేలు చేస్తామని హామీ ఇచ్చి నేడు రూ.12వేలకు పరి మితం చేసి మాట తప్పిందని మక్తల్ మాజీ ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆరో పించారు. ప్రభుత్వం గతంలో ఇచ్చి న హామీలను అమలు చేయాలని కోరుతూ మంగ ళవారం నుంచి ఈనెల 10వ తేదీ వరకు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రక టించారు. సోమవారం ఆయన హైదరా బాద్ నుంచి 'నమస్తే తెలంగాణ' ప్రతినిధిలో ఫోన్‌లో మాట్లాడుతూ రేవం త్‌రెడ్డి వరంగల్ డిక్ల రేషన్ సభలో రైతులకు రైతుభరోసా కింద ఎకరాకు రూ.15 వేలు చెల్లి స్తామని హామీ ఇచ్చిచ్చారని, కానీ నేడు మంత్రివర్గం రూ.12 వేలకు తీర్మానం చేయడం అంటే రైతులను మోసం చేయడమేనని ఆరోపిం చారు. ఎన్నికల ముందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతోపాటు రైతు భరో సాను రూ.15వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వ ర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 10గంటలకు మక్తల్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఈ నెల 8న ఆత్మకూర్, అమరచింత, 9న కృష్ణ, మాగ నూర్, 10న నర్వ, ఊట్కూరు మం డల కేంద్రాల్లోనూ భారీ ఎత్తున నిరసన కార్య క్రమాలు చేపట్టనున్నట్లు వెల్ల డించారు. ఈ కార్య క్రమాల్లో బీఆర్ ఎస్ శ్రేణులతోపాటు రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



వనపర్తి జిల్లా పెద్దగూడెం వద్ద నిరసనలో భాగంగా డిక్లరేషన్ పత్రాలను దహనం చేస్తున్న రైతులు, బీఆర్‌ఎస్ నేతలు




పెల్లుబికిన నిరసనలు - దద్దరిల్లిన ధర్నాలు

# కదం తొక్కి..

- రైతుభరోసా కొర్రీలపై రైతన్నల ఆగ్రహం
- బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆందోళనలు
- భగ్గుమన్న ఉమ్మడి పాలమూరు జిల్లా
- పెద్దగూడెంలో వ్యవసాయ కూలీల మద్దతు
- ఎకరాకూ రూ.15 వేలు పంట పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్
- పలు చోట్ల గులాబీ నేతల అరెస్టులు

రేవంత్ సర్కారుపై కర్షకన్న కన్నెర్ర చేశాడు. రైతు భరోసాపై కొర్రీలు పెట్టడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులు రోడ్ల పైకి చేరు కొని ఆందో ళనకు దిగారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు ఎకరాకూ రూ.15 వేల రైతు భరోసా అందించాలని పెద్ద ఎత్తున నినాదించారు. దీంతో ఆయా పట్ట ణాలు, గ్రామాలు ధర్నాలతో దద్ద రిల్లాయి. రైతు భరోసా ఎకరాకూ రూ.12 వేలు ఇస్తామన డంపై ఆగ్రహ జ్వాలలు రాజుకు న్నాయి. వనపర్తి జిల్లా పెద్దగూడెం చౌరస్తాలో డిక్ల రేషన్ పత్రాలను మంటల్లో దహనం చేశారు. సమీపంలోని వరి పొలంలో కూలీలు గులాబీ నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నాగర్‌క ర్నూల్, నారాయణ పేట, మహబూ బ్‌నగర్ జోగుళాంబ గద్వాల జిల్లాలో బీఆ ర్‌ఎస్ ఆందో ళనలు జోరుగా సాగాయి. పలు వురు గులాబీ నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తర లించారు. ఈ సందర్భంగా పలు వురు నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికార దాహం కోసం 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటీ నెర వేర్చలేదని విమర్శించారు. ఆరుగాలం కష్టపడి అన్నదాత లు పంటలు పండిస్తే తమను కాంగ్రెస్ సర్కారు కొర్రీల పేరుతో మోసం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతు, కూలీలకు రూ.12 వేల ఇస్తా మని చెప్పి నేడు ఊసెత్తడం లేదని దుయ్య బట్టారు. అలాగే అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింప జేయకుంటే ఆందో ళన తప్పదని వారు హెచ్చరించారు.

**- మహబూబ్‌నగర్, జనవరి 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



జడ్చర్లలో నిరసన దీక్ష చేపట్టిన గులాబీ పార్టీ శ్రేణులు



మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో నిరసనలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నేతలు



అయిజలో బీఆర్‌ఎస్ నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు



వనపర్తి జిల్లా పెద్దగూడెం సమీపంలో వరి పొలంలో కూలీలతో కలిసి బీఆర్‌ఎస్ నేతల నిరసన

## ప్రశాంత్ హోటల్‌పై దాడులు

- అపరి శుభ్రతపై యజమానికి నోటీసులు
- కేసు నమోదు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



మహబూబ్‌నగర్‌లోని ప్రశాంత్ హోటల్ యజమానికి నోటీసులు ఇస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

నమస్తే ఎఫెక్ట్

మహబూ బ్‌నగర్, మెట్టుగడ్డ జనవరి 6 : మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రశాంత్ హోటల్‌లో చికెన్ బిర్యా నీలో బొద్దింక వచ్చినా కస్టమర్లను బెదిరించిన ఘటనపై సోమవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడు లు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్ అపరిశుభ్రంగా ఉండడంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పాటిం చడం లేదని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇవ్వడంతోపాటు కేసు నమోదు చేశా రు. ఈనెల 4న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో బిర్యానీలో బొద్దింక అనే శీర్షిక వచ్చిన కథనంపై స్పందించిన అధికా రులు దాడులు నిర్వహించి విస్తృతంగా తనిఖీలు చేశారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాల పరిశీలన కోసం చికెన్ బిర్యానీ తోపాటు మరి కొన్ని ముడి పదార్థాల శాం పిల్స్ సేకరించి లాబరేట రీకి పంపిం చనున్నట్లు చెప్పారు. ఇందులో ఏమైనా కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టపరంగా క్రిమినల్ కేసు నమోదు చేస్తా మని హెచ్చరించారు. అయితే పత్రికల్లో వచ్చిన రెండు రోజుల తర్వాత స్పందించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఘటనపై హోటల్ యాజమాన్యాన్ని కూడా పెద్దగా ప్రశ్నించక పోవడం గమనార్హం. ఈ తనిఖీల్లో అసి స్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్, మహబూబ్‌న గర్ జిల్లా ఫుడ్ ఆఫీసర్ శ్రీలత, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనో జ్‌కుమార్, ఇన్‌చార్జి ఆఫీసర్ కరుణాకర్, అంజి లయ్య తదితరులు ఉన్నారు.



ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు

## సైబర్ నేరగాళ్ల ముఠా పట్టివేత

- ఏడుగురు అరెస్టు.. రిమాండ్
- నాలుగు బైకులు, మొబైల్స్, రూ.4లక్షల సొమ్ము స్వాధీనం
- అమరచింత బ్యాంక్ చోరీ కేసులోనూ నిందితుల అరెస్టు
- కేసులు ఛేదించిన పోలీసులకు నగదు ప్రోత్సాహకాలు అందించిన ఎస్పీ రావుల గిరిధర్



విలేకరుల సమావేశంలో కేసుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 6 : ఆన్‌లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులను లోన్ల పేరుతో రూ.కోట్లకు టోకరా వేసి మోస గించిన కేసును ఛేదిం చినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన కేసు వివరాలు వెల్ల డించారు. వనపర్తి పట్టణానికి చెందిన తొగట రాజు మెకాని క్‌గా పనిచేస్తూ బాల్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. డిసెంబర్ 17న మధ్యాహ్న సమయంలో తాను ఫేస్‌బుక్ చూస్తుండగా ధని ఫైనాన్స్ యాప్ ప్రకటనను ఓపెన్ చేయగా వెంటనే అతనికి ఫోన్ కాల్ వచ్చింది. ఏమైనా లోన్ కావాలా అని అడుగగా రూ.3లక్షలు కావాలని తాను చెప్పినట్లు తెలిపారు. రూ.3ల క్షలకు గానూ ప్రతి నెలా రూ.8,860 కట్టాలని చెప్పారు. ఇలా 36 నెలలు కట్టాల్సి ఉంటుందని మొదటగా ఇన్సూరెన్స్, పేపర్ డాక్యు మెంట్ల ఖర్చు కింద రూ.6,850ను ధర్మేందర్‌కుమార్ స్కానర్ ద్వారా పంపించాడు. మరి కొద్ది సేప టికి రూ.8860లపై ఉన్న స్కానర్ పంపిం చగా ఒక ఐడీ నెంబర్ రావడంతో మొత్తం రూ.15,710 చెల్లించాడని చెప్పారు. రాత్రికి అకౌం ట్‌లో జమ అవుతాయని అంతవరకు వేచి చూడాలని చెప్పారు. రాత్రి వరకు వేచి చూసిన రాజుకు ఎలాంటి అమౌంట్ జమ కాక పోవడంతో అతను 8:30 గంటల సమయంలో ఫోన్ చేయగా వారి నుంచి సమా ధానం రాలేదు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు వారికి ఫోన్ చేయగా మరి కొన్ని డబ్బులు వేయమని చెప్పారు. వెంటనే అనుమానం వచ్చిన రాజు మోస పోయానని గుర్తించి సైబర్ క్రైం నెంబర్ 1930కి రిపోర్ట్ చేయగా డిసెం బర్ 21న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసు కొని విచారించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయెల్, వనపర్తి ఎస్పీ రావుల గిరి ధర్, డీఎస్పీ రత్నం, సీఐ కృష్ణ, ఎస్సైలు రవిప్రకాశ్, హరిప్రసా ద్‌లు ఉన్న తా ధికారుల సూచనల మేరకు విచారణ చేప ట్టామని తెలి పారు. ముద్ర, ధని యాప్‌ల ద్వారా రాష్ట్రస్థాయిలో పెద్ద మొత్తంలో కేసులు నమోదు కాగా 35మంది సైబర్ నేరస్తు లను గుర్తించామని వారిలో ఏడుగురికి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారిలో గోపాల్ పేట మండలం మున్న నూరు గ్రామానికి చెందిన సోడే కృష్ణకుమార్, కొత్త ఆంజనేయులు, జనుంపల్లి నితీశ్‌కుమార్‌రెడ్డి, సోడే బాను, వనపర్తిలోని గాంధీనగర్‌కు చెందిన ఆగుపోగు మహేశ్, పాన్‌గల్ మండ లం మల్లా యిపల్లికి చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి, గద్వాల పట్ట ణానికి చెందిన మోరెడ్డి ఉద యకుమార్‌రెడ్డి ఉన్నారన్నారు. వీరందరినీ అరెస్ట్ చేసి విచారించగా కలకత్తా, ఢిల్లీ, పాట్నాలో ఉంటూ అంకిత్, రాహుల్, పంకజ్ వారి సహచరులు చెప్పి నట్లు సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదిస్తున్నా రని, మోసం చేసి అమాయకుల వద్ద సేకరించిన డబ్బు మొత్తంలో వాటాకింద అంకిత్, రాహుల్, పంక జ్‌కు 20 నుంచి 30శాతం వరకు ఇవ్వాలని, మిగిలిన డబ్బులను వస తులను కల్పించి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టా ప్‌లు, ఇతర సౌకర్యాల కోసం తీసుకు నేవారన్నారు. ముద్ర, ధని లోన్ యాప్‌ల ద్వారా అప్లి కేషన్ ఖర్చులు, ఫోన్ నెంబర్, పేరు, చిరునామా, ఈ మెయిల్ కావాలని వివరాలను ఎక్సెల్ ఫైల్‌పై తీసు కొని ఫోన్‌లో వివరాలను తీసు కొని నమ్మించి లోన్ మంజూరు చేస్తామని నమ్మించి నమ్మబలికి డాక్యు మెంట్ చార్జీలని చెప్పి రూ.10వేల నుంచి రూ.40వేల వరకు తీసు కొని లోన్ మంజూర యిందని పంపేవారన్నారు. సాయంత్రం కాగానే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసేవారన్నారు. బాధితుల నుంచి కొట్టే సిన డబ్బులో హరీశ్ 70 శాతం తీసు కొని తనవం తుగా 20 శాతం ఉంచుకొని మిగతా 30 శాతం డబ్బులు తన టీమ్ సభ్యులందరికీ అంద జేసేవారని చెప్పారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో 10వేల నుంచి 15వేల మందికి ఫోన్ చేసి మోసగించారని, దాదా పుగా ఇప్ప టికి వెయ్యి మందిని మోస గించి రూ.2కోట్లు ఖాజేశారని చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన డబ్బులు రూ.50ల క్షలు విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి విమానాల్లో తిరుగుతూ బార్ అండ్ రెస్టా రెంట్‌కు వెళ్లడం, చార్‌దం తీర్థయాత్రలకు వెళ్లడం, వారు సంపాదిం చిన ధనాన్ని విలాసాలకు విని యోగించేవారన్నారు. వారి వద్ద నుంచి మొత్తం 6 మొబైల్స్, నాలుగు బైకులు స్వాధీన పరుచుకున్నామని వాటి విలువ రూ.4లక్షల దాకా ఉంటుం దని చెప్పారు. ఈ కేసులో నింది తులను అరెస్ట్ చేసి రిమాం డ్‌కు పంపించినట్లు ఎస్పీ వెల్ల డించారు.

**బ్యాంకు దొంగతనం ఛేదించిన పోలీసులు**

అమరచింత యూనియన్ బ్యాంకు దోచుకోవడానికి యత్నం చేసిన ముఠా గుట్టును రట్టు చేశారు పోలీసులు. వన పర్తి మండలం మెంటెప ల్లికి చెందిన అంకిత బీటెక్ పూర్తిచేసి జల్సాలకు అలవాటు పడిన ఆమె గోవా, బెంగుళూరుకు తిరిగి అధిక ఖర్చులు చేసిందని, అదే గ్రామానికి చెందిన జగ దీశ్వర్ రెడ్డిని 2022లో వివాహం చేసుకుంది. పెళ్లి తరువాత అప్పులు అధికం కావడంతో ఎలా గైనా డబ్బు సంపాదించా లని అదే గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి, నాగరాజు, గణేశ్‌లకు డబ్బు ఆశ చూపించి వారితో కలిసి గద్వాల, నారాయ ణపేట, మరికల్ ప్రాంతాల్లో బ్యాంకుల్లో దొంగతనాలకు వెళ్లారని ఆయన చెప్పారు. గత నెల డిసెంబర్ 27న బ్యాంకు వెనుకాల కిటికి హుక్కులు తీసి లాకర్‌ను పగుల గొట్టే దుకు ప్రయ త్నించి విఫలమై సీసీ కెమెరాలు, సీవీఆర్‌ను ఎత్తుకె ళ్లారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ నెల 5న కారులో ఉన్న ఐదుగురు నేరస్తులను పారి పోతుండగా పట్టు కొని వారివద్ద ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇటీవల సాంకేతికతను ఉపయో గించిన మోసా లకు, చోరీలకు పాల్పడిన గోపాల్‌పేటలో 3 కేసులు, ఆత్మ కూర్‌లో 2, అమరచింతలో 1, వనపర్తిలో ఒక కేసును ఛేదిం చామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులను ఛేదించిన సైబర్ క్రైం డీఎస్పీ రత్నం, ఎస్సై రవిప్రకాశ్, కానిస్టేబుల్ నగేశ్, సత్యం, విజయ్, పోలీస్ సిబ్బందిని అభినందించి నగదు పురస్కా రాన్ని అంద జేశారు. సమా వేశంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, సీఐలు నరేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## రుణమాఫీపై కోర్టుకెక్కిన రైతులు

- రూ.2ల క్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం మోసగించిందని ఆరోపణ



అల్వాల్ యాదవ్ భూమి పాసుబుక్

వెల్దండ, జనవరి 6 : ప్రభుత్వం రూ.2ల క్షల రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలంటూ మండలంలోని బండోనిప ల్లికి చెందిన రైతులు హైకోర్టు మెట్లు ఎక్కారు. వారి వివరాల ప్రకారం బండోనిపల్లి గ్రామానికి చెందిన 16మంది రైతులు తాము ప్రభుత్వం ప్రక టించిన రూ.2ల క్షలలోపు రుణమా ఫీకి అర్హులం అన్నారు. అయి తే తాము అన్ని విధాలా అర్హులైనప్పటికీ ప్రభు త్వం ప్రక టించిన నాలుగు విడుతల్లో కూడా మాకు మాఫీ మంజూరు చేయ లేదని గ్రామానికి చెందిన వావిళ్ల అల్వాల్ యాదవ్‌తోపాటు 15 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. తా ము వెల్దండ ఎస్‌బీఐ రుణాలు తీసుకున్నామని, రుణమాఫీ కాకపోవడంతో అధికారులను అడి గితే మేమేం చేయాలి..? ప్రభుత్వం ఇస్తే వద్దం టామా ఒక్క వెల్దండ బ్రాంచ్ పరిధిలోనే 1671 మంది రుణమాఫీ వర్తిం చలేదని వారు చెప్పి నట్లు వాపోయారు. అందుకే తమకు ప్రభు త్వం ఎందుకు రుణమాఫీ చేయలేదో చెప్పాలని కోరు తూ కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.

**మా చేతిలో ఏమీ లేదంటున్నారు..**



ప్రభుత్వం ఇస్తే మేము వద్దంటమా..? మాది ఏమి పోతుంది.. మా చేతిలో ఏమి లేదని బ్యాంక్ అధికా రులు అంటున్నారు. నాకు గుం డాల గ్రామ రెవె న్యూ శివారులో 4.20 ఎకరాల భూమి ఉంది. వెల్దండ ఎస్‌బీఐలో పంటరుణం తీసుకున్నా నాలుగు విడుత ల్లోనూ నాకు రుణమాఫీ కాలేదు.. ఎవరికి చెప్పుకున్నా ఫలితం లేక పోవడం తో కోర్టును ఆశ్రయించాం. **– అల్వాల్‌యాదవ్, రైతు బండోన్‌పల్లి, వెల్దండ మండలం**

## డెడ్‌బాడీ కోసం దవాఖాన ఎదుట ధర్నా

నాగర్‌క ర్నూల్, జనవరి 6 : ఆదివారం తెలకప ల్లిలో వైకుంఠ రథాన్ని ఢీకొని మృతి చెందిన బల్మూర్ మండలం కొండా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య మృత దేహాన్ని ఇవ్వడం లేదని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోమవారం నాగర్‌కర్నూల్‌లోని జనరల్ దవాఖాన ఎదుట ధర్నాకు దిగారు. ప్రమాదం జరిగిన వెంటనే కేసు నమోదు చేసి మృతదే హాన్ని నాగర్‌కర్నూల్‌కు తరలించారని, మృత దేహాన్ని ఇవ్వమంటే ఇవ్వడం లేదని, పోస్టుమార్టం చేయలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ రోడెక్కి నిరసన తెలిపారు. 12 గంటలకు నాగర్‌కర్నూల్‌కు రమ్మని ఎస్సై చెప్పి సాయంత్రం నాలుగు గంటల వుతున్నా తమను ఎవరూ పట్టించుకోవం లేదని, ఎస్సై రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం డెడ్‌బాడీ ఇవ్వమని అడిగినా దవాఖాన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. దీంతో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో దవాఖాన ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. దీంతో అరగంటపాటు అచ్చం పేట, మహబూ బ్‌నగర్, ట్యాంక్‌బండ్ రహదారుల్లో వాహనాలు నిలిచి పోవడంతో ట్రాఫిక్ అంత రాయం ఏర్ప డింది. విషయం తెలుసుకున్న సీఐ కనకయ్య ఘటనా స్థలా నికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పడంతో ఆందో ళన విరమించారు.



దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు